# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 163 | పేజీలు : 08 | ఆదివారం | 21-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




## భగీరథ్‌కు బెయిల్

- పోక్సో కేసు..బండి సంజయ్ కొడుకు భగీరథ్‌కు బెయిల్
- పోక్సో కేసులో నెల రోజులుగా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్
- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన మల్కాజ్‌గిరి కోర్టు
- రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన భగీరథ్ వ్యవహారం


### 20 ఏళ్ళ తర్వాత
## నిర్దోషులుగా తీర్పు

కాంగ్రెస్ నేత హత్య కేసు...



- కాంగ్రెస్ నేత పవన్‌రాజే నింబాల్కర్ హత్య కేసులో 20 ఏళ్ల తర్వాత తీర్పు
- మాజీ ఎంపీ పదంసింగ్ పాటిల్ సహా 9 మందిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు
- సాక్ష్యాధారాలు లేవంటూ అందరినీ విడుదల చేసిన ముంబై సీబీఐ ప్రత్యేక కోర్టు

### 30న....
## విశాఖకు రాష్ట్రపతి



- విశాఖ పర్యటనకు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- జూన్ 30న విశాఖకు వస్తున్న రాష్ట్రపతి
- కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొననున్న రాష్ట్రపతి
- కార్యక్రమంలో పాల్గొననున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు



# మరో లేఖ

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరో లేఖ
- పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాసిన సీఎం రేవంత్‌రెడ్డి
- మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి
- ముఖ్యంగా ఐఆర్‌ఎఫ్‌సీ ఫైనాన్సింగ్, మెట్రో ఫేజ్-2 అంశాలపై చర్చించాలని వినతి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరోసారి లేఖ రాశారు. ఈమేరకు మెట్రో రైలు పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఐఆర్‌ఎఫ్‌సీ ఫైనాన్సింగ్, మెట్రో ఫేజ్-2 అంశాలపై చర్చించాలని అందులో కోరారు. ఈనెల 16న ఇదే విషయమై కిషన్? రెడ్డికి లేఖ రాసినట్లు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సమావేశం ఏర్పాటు చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

**మెట్రో రైలు రాష్ట్రానికి అత్యంత కీలకం**

జూన్? 22,23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని కిషన్ రెడ్డికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తామిద్దరం కలిసి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసేలా సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో రైలు రాష్ట్రానికి, హైదరాబాద్‌కు అత్యంత కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టు అని, పెండింగ్ అంశాలపై త్వరితగతిన నిర్ణయం

# ఇదే అసలైన శివసేన

- శివసేనలో ఇకపై ఎలాంటి గ్రూపులు లేవన్న అమిత్ షా
- ఏక్ నాథ్ షిండేదే అసలైన శివసేన అని వ్యాఖ్య
- శివసేన పూర్తిగా షిండే నేతృత్వంలో నడుస్తోందన్న కేంద్ర హోంమంత్రి



హైదరాబాద్ పల్స్,డెస్క్

మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన (యూబీటీ) శిబిరంలో అంతర్గత తిరుగుబాటు భయాలు నివురు గప్పిన నిప్పులా నడుస్తున్న తరుణంలో... కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శివసేనలో ఇకపై ఎలాంటి గ్రూపులు, విభజనలు లేవని.. ఏక్ నాథ్ షిండే నడిపిస్తున్నదే అసలైన, ఏకైక

# నిరాహార దీక్ష చేస్తా

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కవిత వార్నింగ్

- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని గనిని సందర్శించిన కవిత
- మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న 1200 మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్
- ఉద్యోగాలు ఇవ్వకపోతే జులై 20 నుంచి నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరిక



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సింగరేణి 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే-5 గనిని

### ఆధ్యాత్మిక కేంద్రంగా
# తీర్చిదిద్దుతాం

- ఉండవల్లిలో చంద్రబాబు, రామ్‌దేవ్..ఏపీని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం
- ఉండవల్లిలో రామ్‌దేవ్ యోగా కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు
- చంద్రబాబు ఓ కర్మయోగి అంటూ ప్రశంసించిన యోగా గురు రామ్‌దేవ్
- అమరావతిని యోగ రాజధానిగా అభివర్ణించిన బాబా రామ్‌దేవ్
- ఏపీని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు
- ప్రజారోగ్యం కోసం 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ పల్స్,డెస్క్

చారిత్రక ఉండవల్లి గుహల ప్రాంగణం యోగా సాధనకు వేదికైంది. ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ నేతృత్వంలో జరిగిన యోగా శిక్షణా కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్, సీఎం చంద్రబాబు.. అభివృద్ధి, ఆరోగ్యం, ఆధ్యాత్మికత

# మాపై దుష్ప్రచారం ఆపండి

### రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం:హైడ్రా కమిషనర్ రంగనాథ్

- హైడ్రాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ రంగనాథ్ ఆగ్రహం
- హైడ్రాను బద్నాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- సిటీలో ఇప్పటి వరకు 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని వెల్లడి
- తమకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్న రంగనాథ్
- హైడ్రా ఎప్పుడూ మౌనంగా ఉండదని స్పష్టీకరణ



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'హైడ్రా'పై గత కొన్ని రోజులుగా వ్యతిరేక ప్రచారం జరుగుతోందంటూ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ తీవ్రంగా స్పందించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థను బద్నాం చేయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన హైడ్రా యాక్షన్ ప్లాన్, ఇప్పటివరకు సాధించిన విజయాలపై పక్కా లెక్కలతో క్లారిటీ ఇచ్చారుహైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం కాలేదని, ఇప్పటివరకు సిటీలో దాదాపు 600 ఆపరేషన్స్ పూర్తి చేసి, ఆక్రమణదారుల గుప్పిట్లో ఉన్న సుమారు లక్షా పదివేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను, చెరువులను, పార్కులను కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. దోపిడీకి గురికాకుండా ఉండాలనే

# కేంద్రానికి సీతక్క లేఖ

### వీబీజీ రామ్‌జీ చట్టంపై కేంద్రానికి మంత్రి సీతక్క లేఖ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్కపేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు.శనివారం



# పీఎం కిసాన్ నిధులు విడుదల

- పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ
- 9.44 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,880 కోట్లు జమ
- ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం
- పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్ నుంచి నిధుల బదిలీ కార్యక్రమం



### మరింత ముదిరిన
# వివాదం..

మెలోనీపై ట్రంప్ మాటల దాడి..



హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది.

# ఇదే అసలైన శివసేన

మొదటి పేజీ తరువాయి

శివసేన అని ఆయన స్పష్టమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు.కొల్హాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ... "గతంలో రాజకీయ సమీకరణాలు చూసి మనం ఏక్ నాథ్ షిండే వర్గాన్ని 'శివసేన షిండే గ్రూప్' అని ప్రత్యేకంగా పిలవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు మహారాష్ట్రలో అలాంటి గ్రూపుల ముచ్చటే లేదు. రాష్ట్రంలో ఉన్నది ఒకే ఒక్క ఒరిజినల్ శివసేన. అది పూర్తిగా షిండే నేతృత్వంలోనే నడుస్తోంది" అని అన్నారు.సభకు ముందు అమిత్ షా కొల్హాపూర్‌లోని అత్యంత పవిత్రమైన మాతా అంబాబాయి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మహారాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఆలయ ఆధునికీకరణ, ప్రత్యేక కారిడార్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.ప్రధాని మోదీ ఇచ్చిన 'అభివృద్ధి, వారసత్వం' అనే నినాదంతోనే దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం సాధ్యమవుతోందని అమిత్ షా చెప్పారు. ఇందులో భాగంగానే మహారాష్ట్రలోని అన్ని జ్యోతిర్లింగాలు, శక్తి పీఠాలను ప్రభుత్వం అత్యంత వైభవంగా పునరుద్ధరిస్తోందని వెల్లడించారు.

# భగీరథ్‌కు బెయిల్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో గత నెల రోజులుగా హాట్ టాపిక్‌గా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భగీరథ్‌కు ఎట్టకేలకు మల్కాజ్‌గిరి కోర్టులో ఊరట లభించింది. దాదాపు నెల రోజులుగా చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అతనికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.ఒక మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో భగీరథ్‌పై కఠినమైన పోక్సో కేసు నమోదైన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రి కొడుకు కావడం, పైగా సున్నితమైన కేసు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశం పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిన భగీరథ్.. మే 17న పోలీసుల ముందుకు వచ్చి సరెండర్ అయ్యాడు.ఆ తర్వాత మేడ్చల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించారు. బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురవడంతో నెల రోజులకు పైగా జైల్లోనే గడపాల్సి వచ్చింది. తాజాగా ఇంజినీరింగ్ పరీక్షల నేపథ్యంలో, భగీరథ్ కు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో, భగీరథ్ జైలు నుంచి బయటకు రానున్నారు.

# నిరాహార దీక్ష చేస్తా

మొదటి పేజీ తరువాయి

సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న దాదాపు 1200 మంది వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఒక నెల రోజులు టైమ్ ఇస్తున్నామని, ఆలోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే జులై 20 నుంచి తాను నిరాహార దీక్షకు కూర్చుంటానని హెచ్చరించారు.సింగరేణిలో ఏ చిన్న పని జరగాలన్నా నేరుగా డిప్యూటీ సీఎం ఆఫీస్ నుంచే లంచాలు అడుగుతున్నారంటూ కవిత సంచలన ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పాలనలో లాభాల్లో ఉన్న సింగరేణిని నష్టాల్లోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. మొన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడికి తీవ్ర గాయాలవడానికి యాజమాన్యం వాడుతున్న నాసిరకం డిటోనేటర్లే కారణమన్నారు. గనుల లోపల పని చేసే కార్మికులకు కనీసం స్వచ్ఛమైన గాలి, మంచి నీరు కూడా ఇవ్వకుండా అధికారులు కక్కుర్తి పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రిటైర్ అయిన కార్మికులకు సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం సింగరేణికి ప్రత్యేకంగా 'హౌసింగ్ బోర్డు' ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం లేదా కార్మిక సంఘం తరఫున రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. అలాగే విజిలెన్స్ ఎంక్వయిరీల పేరుతో కార్మికులను భయభ్రాంతులకు గురిచేయవద్దని అన్నారు. ఉద్యమ కాలం నుంచే తాను సింగరేణి కార్మికులతో కలిసి నడిచానని గుర్తుచేసిన కవిత... తెలంగాణ హక్కుల కోసం తాను స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని భూపాలపల్లి ప్రజలు, బొగ్గగని కార్మికులు గుండెల్లో పెట్టుకుని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# మరింత ముదిరిన వివాదం..

మొదటి పేజీ తరువాయి

జీ-7 సదస్సులో తనతో ఫోటో దిగేందుకు మెలోనీ పదేపదే ఆరాటపడ్డారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి కారణమయ్యాయి. ట్రంప్ వ్యాఖ్యలను మెలోనీ ఖండించారు. అయినప్పటికీ, ట్రంప్ తాజాగా మరోసారి అవే వ్యాఖ్యలను పునరావృతం చేశారు .ఫోటో గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన మెలోనీ.. తాను గానీ, ఇటలీ గానీ ఎప్పుడూ, ఎవరినీ వేడుకోలేదని స్పష్టం చేశారు. ట్రంప్ చెప్పిన విషయాలు పూర్తిగా అసత్యమని, వాటిని విని తాను ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. మెలోనీ వివరణ ఇచ్చినప్పటికీ ట్రంప్ మాత్రం తన వ్యాఖ్యలపై వెనక్కి తగ్గలేదు. ఫోటో కోసం ఆమె పదేపదే అడిగిన విషయం నిజమేనని మరోసారి అన్నారు.'స్వదేశంలో మెలోనీకి ప్రజాదరణ తగ్గుతోంది. ఇటలీతో పాటు నాటో మిత్రదేశాలను రక్షించేందుకు అమెరికా ఏటా వందల బిలియన్ల డాలర్లు ఖర్చుపెడుతోంది. అయినా వాళ్లు మాకు సహకారం అందించలేదు. ఇరాన్‌పై దాడులు చేసే సమయంలో వారి ఎయిర్‌బేస్‌లను వాడుకోనివ్వలేదు. ఇరాన్‌ను అమెరికా ఓడించిన తర్వాత మెలోనీ మేలుకున్నారు. తన బలాన్ని పెంచుకునేందుకు ఇప్పుడు అమెరికాతో స్నేహం చేయాలని కోరుకుంటున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# 20 ఏళ్ళ తర్వాత నిర్దోషులుగా తీర్పు

మొదటి పేజీ తరువాయి

మహారాష్ట్ర రాజకీయాల్లో గత రెండు దశాబ్దాలుగా సంచలనం సృష్టిస్తున్న కాంగ్రెస్ నేత పవన్‌రాజే నింబాల్కర్ హత్య కేసులో ముంబైలోని సీబీఐ ప్రత్యేక కోర్టు శనివారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎంపీ పదంసింగ్ పాటిల్‌తో సహా మొత్తం తొమ్మిది మంది నిందితులను, తగిన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంటూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో తుది తీర్పు వెలువడింది.2006 జూన్ 3న ఉస్మానాబాద్ (ప్రస్తుతం ధారాశివ్) జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత పవన్‌రాజే నింబాల్కర్, ఆయన డ్రైవర్ సమద్ కాజీని నవీ ముంబైలోని కలంబోలి వద్ద దుండగులు కాల్చి చంపారు. ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. రాజకీయ, వ్యాపార వైషమ్యాల కారణంగానే ఈ హత్య జరిగిందని, దీని వెనుక పవన్‌రాజే బంధువైన పదంసింగ్ పాటిల్ హస్తం ఉందని సీబీఐ ఆరోపించింది. టెర్నా షుగర్ ఫ్యాక్టరీ వివాదాలే హత్యకు దారితీశాయని, దాదాపు రూ. 30 లక్షల సుపారీ ఇచ్చి ఈ హత్య చేయించారని సీబీఐ తన చార్జిషీట్‌లో పేర్కొంది.ఈ కేసులో 2009లో పదంసింగ్ పాటిల్‌ను అరెస్టు చేయగా, అనంతరం ఆయన బెయిల్‌పై విడుదలయ్యాడు. 2011లో ప్రారంభమైన ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా సామాజిక కార్యకర్త అన్నాహజారేతో సహా మొత్తం 128 మంది సాక్షులను కోర్టు విచారించింది. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, 20 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని తీర్పుకు ముందు పవన్‌రాజే కుమారుడు, శివసేన (యూబీటీ) ఎంపీ ఓంరాజే నింబాల్కర్ వ్యాఖ్యానించారు. తాజా తీర్పుతో మహారాష్ట్రలో అత్యంత సుదీర్ఘకాలం నడిచిన రాజకీయ హత్య కేసుల్లో ఒకదానికి తెరపడినట్లయింది.

# 30న.... విశాఖకు రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 30వ తేదీన విశాఖపట్నం పర్యటనకు రానున్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ అధికారికంగా ప్రకటించారు.ఈ ప్రథమ స్నాతకోత్సవంలో 2021 నుండి 2026 విద్యా సంవత్సరాల మధ్య తమ కోర్సులు, ప్రోగ్రామ్‌లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సుమారు 400 మంది విద్యార్థులకు రాష్ట్రపతి స్వయంగా డిగ్రీ పట్టాలను అందజేయనున్నారు. వీరితో పాటు వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 15 మంది టాపర్లకు గోల్డ్ మెడల్స్ కూడా ప్రదానం చేయనున్నారు.రాష్ట్రపతితో పాటు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతితో పాటు సీఎం, గవర్నర్ ఒకే వేదికపైకి వస్తుండటంతో విశాఖ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ భద్రతా ఏర్పాట్లను చేస్తోంది.

# మాపై దుష్ప్రచారం ఆపండి

మొదటి పేజీ తరువాయి

ఆకాంక్షతోనే ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని, ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నామని చెప్పారు."రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. మాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. ఎంఐఎం అయినా, అధికార కాంగ్రెస్ అయినా మాకు ఒకటే. ఫాతిమా కాలేజీ లాంటి విద్యాసంస్థలు భాగ్యనగరంలో చాలా ఉన్నాయి. చట్టం అందరికీ సమానమే. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదు. అలాగని రాత్రికి రాత్రి వచ్చి ఇళ్లను కూల్చేస్తుందనేది అవాస్తవం" అని స్పష్టం చేశారు.గుడిసెలు వేసుకున్న వారిలో నిజమైన పేదలు ఎవరు అనేది పరిశీలిస్తామని, వారికి ప్రభుత్వం తరఫున డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని మానవీయ కోణంలో మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలం అయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆక్రమణల వల్లే నాలాలు పూడిపోయి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. "లక్ష మంది ప్రజలకు మంచి చేయాలన్నప్పుడు.. కొంతమంది ఆక్రమణదారులకు చెడు జరగక తప్పదు. ఒకవేళ హైడ్రా వైపు ఏమైనా తప్పు ఉంటే క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధమే. తప్పులు జరిగితే సరిదిద్దుకుంటూ ముందుకెళతాం. హైడ్రా పొలిటికల్ సెటిల్‌మెంట్లకు అడ్డాగా మాత్రం మారదు" అని తేల్చిచెప్పారు.

# మరో లేఖ

మొదటి పేజీ తరువాయి

తీసుకోవడం అవసరమని లేఖలో పేర్కొన్నారు. రైల్వే మంత్రితో భేటీ సమయంలో చర్చకు అవసరమైన వివరాలు తీసుకొస్తానని తెలిపారు. ఒప్పందాలు, సంబంధిత పత్రాల కాపీలను తీసుకొస్తానన్నారు. సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలపాలని కిషన్ రెడ్డిని రేవంత్ రెడ్డి కోరారు.

**కేంద్రం నిధులు విడుదల చేసేలా చొరవ చూపాలి**

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సి రుణ నిధుల కోసం కేంద్రం తక్షణమే విడుదల చేసేందుకు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఇటీవల రాసిన బహిరంగ లేఖలో కోరారు. ఈ విషయంపై చర్చించేందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని ఆ లేఖలో కోరారు.హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 మూడు కారిడార్లలోని 69 కిలోమీటర్ల మేర ప్రయాణికులకు సేవలను అందిస్తోంది. పెరిగిన జనాభా, పట్టణ విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2 ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్రతిపాదనలలో మొత్తం 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల రూట్ ఉంది. దీని అంచనా వ్యయం సుమారు రూ.38,595 కోట్లుగా ఉంది. ఫేజ్-1 ను ప్రైవేటుగా నిర్వహించడం, ఫేజ్-2ను వేరొక సంస్థాగత యంత్రాంగం కింద అమలు చేయడంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పలు అభ్యంతరాలను లేవనెత్తిన విషయం తెలిసిందే. వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా అంగీకరించింది.

# ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి

అనే అంశాలను మేళవించి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళికలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సీఎం చంద్రబాబుపై బాబా రామ్‌దేవ్ ప్రశంసల వర్షం కురిపించగా, యోగా ప్రాధాన్యతను వివరిస్తూ రాష్ట్రంలో అమలు చేయనున్న పలు కీలక కార్యక్రమాలను చంద్రబాబు ప్రకటించారు.ఉదయం ఉండవల్లి గుహల వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం బాబా రామ్‌దేవ్ శిక్షణలో జరుగుతున్న యోగా సాధన కార్యక్రమాన్ని చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్.. చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసన్, పవర్ యోగా వంటి కఠినమైన ఆసనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను సీఎంకు వివరించారు. 'యోగాంధ్ర' లోగో ఉన్న షర్టు ధరించిన చంద్రబాబు, ఈ వయసులోనూ ఆరోగ్యంగా ఉన్నారని రామ్‌దేవ్ అభినందించారు.

**చంద్రబాబు కర్మయోగి, అమరావతి యోగ రాజధాని: రామ్‌దేవ్**

ఈ కార్యక్రమంలో బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను, పనితీరును కొనియాడారు. "సీఎం చంద్రబాబు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు, కానీ నేను యోగా అతిథిగా వచ్చాను. ఆయన ఒక కర్మయోగి. ఆయనలా ప్రతి ముఖ్యమంత్రి పనిచేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్ 2047' లక్ష్యం అనుకున్నదానికంటే ముందే సాకారం అవుతుంది" అని అన్నారు.అమరావతిని దేవతల రాజధానిగా అభివర్ణించిన రామ్‌దేవ్, ఇప్పుడు ఇది 'యోగ రాజధాని'గా మారిందన్నారు. "రాజధానిని పచ్చదనంతో నింపుతున్నారు. స్విట్జర్లాండ్‌ను తలపించే అందాలు అమరావతిలో ఉన్నాయి. సీఎం చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, సర్వజన ప్రేమికుడు" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' వంటి లక్ష్యాల సాధనకు చంద్రబాబు అందిస్తున్న సహకారం అమోఘమని కితాబిచ్చారు.

**టెక్నాలజీకి ఆధ్యాత్మికత.. సంజీవనితో ప్రజారోగ్యం: సీఎం చంద్రబాబు**

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, బాబా రామ్‌దేవ్‌తో తనకు 30 ఏళ్లుగా పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. "యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన రామ్‌దేవ్ బాబాకు దేశ ప్రజల తరఫున కృతజ్ఞతలు. ఆయన వేలాది మందికి స్వచ్ఛందంగా శిక్షణ ఇస్తున్నారు. 6, 7వ శతాబ్దాల నాటి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్న ఉండవల్లి గుహల్లో యోగా చేయడం విశేషం" అని అన్నారు."నేను 30 ఏళ్లుగా టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నాను. రామ్‌దేవ్ బాబా యోగాను ప్రమోట్ చేస్తున్నారు. 'టెక్నాలజీ వితవుట్ అడిక్షన్' విధానంలో ముందుకు వెళ్లాలి. దీనికి యోగా, ఆధ్యాత్మికత ఎంతగానో దోహదపడతాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కృషితో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, 190 దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. రాష్ట్రంలో 50% పచ్చదనం పెంచడం, 20 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించడం, రసాయన రహిత పంటలను ప్రజలకు అందించడం తమ ప్రభుత్వ లక్ష్యాలని వివరించారు. ప్రజారోగ్యం కోసం 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇందులో రోగ చికిత్స కంటే రోగ నివారణకు ప్రాధాన్యత ఇస్తూ యోగా, ప్రాణాయామం వంటివి చేరుస్తామని ప్రకటించారు. ఉద్యమ స్ఫూర్తితో యోగా సాధనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల

మొదటి పేజీ తరువాయి

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 23వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విడుదల చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి, ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడత కింద దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా అర్హులైన రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లోకి మొత్తం రూ. 18,880 కోట్లకు పైగా నగదు జమ అయింది.'పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్' సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందింది. వ్యవసాయ పనులతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఈ మొత్తం రైతులకు సకాలంలో అండగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. తాజా విడుదలతో కలిపి ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 4.46 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ విడతలో పశ్చిమ బెంగాల్‌లోని 45.35 లక్షల మంది రైతులకు రూ. 907 కోట్లు, గుజరాత్‌లోని 51.28 లక్షల మంది రైతులకు రూ. 1,025 కోట్లు అందాయి. దేశవ్యాప్త లబ్ధిదారులలో 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు ఉండటం గమనార్హం. పథకం ప్రయోజనాలను సక్రమంగా పొందేందుకు రైతులు తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులు తమ పేరును జాబితాలో తనిఖీ చేసుకునేందుకు pmkisan.gov.in వెబ్‌సైట్‌లోని 'ఫార్మర్స్ కార్నర్'ను సందర్శించవచ్చు.

# కేంద్రానికి సీతక్క లేఖ

మొదటి పేజీ తరువాయి

వీబీజీ రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నిరసన లేఖ రాశామని మంత్రి సీతక్కపేర్కొన్నారు. నూతన చట్టాన్ని ఉపసంహరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మూడు వేర్వేరు లేఖలు కేంద్రానికి పంపించామని వెల్లడించారు.శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌ను యథాతథంగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాపాడాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల అధికారాలను బలహీనపరిచే నిబంధనలని వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపు విధానం పేదలు, దళితులు, గిరిజనులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు.పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలి..రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా చూడకుండా గ్రామస్థాయి ఉపాధి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ఆదిలాబాద్, ములుగు, కుమురంభీం, ఆసిఫాబాద్ వంటి వెనుకబడ్డ ప్రాంతాల అవసరాలు విస్మరించొద్దని అన్నారు. గ్రామ పంచాయతీల్లో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగానే నిధుల కేటాయింపు జరగాలని సూచించారు. నిధుల పంపిణీ విషయంలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వీబీజీ రామ్‌జీ పరిధిలో అనుమతించాలని కోరారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు గతంలోలాగే 90 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత భూ అభివృద్ధి పనులను తొలగిస్తే చిన్న రైతులకు నష్టమని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడే జీవనోపాధి పనులను కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు. వరదలతో దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలకు అనుమతి ఇవ్వాలని కోరారు. 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామం గ్రామీణ పేదల ఆదాయాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలకు 60 రోజుల నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కల పెంపకం, అటవీకరణ కార్యక్రమాలకు ఉపాధి విరామం వర్తింపజేయొద్దని అన్నారు. దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టంలో మార్పులు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.

# తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో...జూలై 2న 'భూ పోరాట' రానికి పిలుపు

**అమీన్ పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20 :** బీరంగూడ కమాన్ వద్ద గల కార్యాలయంలో పటాన్చెరువు నియోజకవర్గం ఇన్చార్జ్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు తెలంగాణ రక్షణ సేన ముఖ్యమైన పత్రికా సమావేశాన్ని నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, రాబోయే జూలై 2న హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయత్ వేదికగా చేపట్టనున్న భారీ నిరసన కార్యక్రమంపై ఈ సమావేశంలో చర్చించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

భూ పోరాటమే లక్ష్యం: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ పిలుపు మేరకు, రాబోయే జూలై 2న ఉప్పల్ బగాయత్ కేంద్రంగా 'భూ పోరాటం' నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఇది కేవలం భూమి కోసం మాత్రమే కాదు, ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికని వారు స్పష్టం చేశారు.

**ప్రభుత్వానికి హెచ్చరిక:**



12 ఏళ్లు గడిచినా తెలంగాణ ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని నాయకులు మండిపడ్డారు. ముఖ్యంగా అర్హులైన ఉద్యమకారులకు 250 గజాల స్థలం, 25,000 రూపాయల పెన్షన్, మరియు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్లను **వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.**

పార్టీలకతీతంగా పోరాటం: ఈ పోరాటంలో ఎటువంటి రాజకీయ విభేదాలు, కులమతాల ప్రమేయం లేకుండా ఉద్యమకారులందరూ ఒక్కతాటిపైకి రావాలని తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. 24 నియోజకవర్గాల నుండి ఉద్యమకారులు స్వచ్ఛందంగా తరలివచ్చి, ఈ సభను దిగ్విజయం చేయాలని కోరారు.కలిసికట్టుగా సాగాలి: "మనం ఉన్నాం, మిమ్మల్ని కాపాడుకుంటాం" అనే కవితమ్మ గారి మాటలను గుర్తు చేస్తూ, ఏ ఒక్క ఉద్యమకారుడు వెనకడుగు వేయకుండా పోరాటంలో భాగస్వాములు కావాలని నాయకులు ఉద్ఘాటించారు. కేకే కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి ఈ సభ ద్వారా కనువిప్పు కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ రామిగిరి ప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ ప్రోగ్రాం ఇన్చార్జ్ దుగుంట్లకు నరేష్ ప్రజాపతి, జిల్లా ఇన్చార్జ్ మసన్నగారి బాలయ్య, ఉమ్మడి రంగారెడ్డి-మెదక్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, కన్వీనర్ మధుసూదన్, గౌరీ గణేష్, ఉమ్మడి మెదక్ ఇన్చార్జ్ వేముల భవాని, శివశంకర్, మడసు శ్రీనివాస్ రావు, గోపి సదానందం, రాంకోటి, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, మరియు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 438 ప్రతిభావంతులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి.ఎమ్.ఆర్

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20 :** పటాన్ చెరు డివిజన్, మైత్రీ మైదానం -పటాన్ చెరు నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటిసారి 2025--26 విద్యా సంవత్సరపు పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 ప్రతిభావంతులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం శనివారం ఉదయం మైత్రీ మైదానంలో ఘనంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**పాఠశాలలు:**

నియోజకవర్గ పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలు, 89 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పరిధిలోకి వస్తున్నారు.బహుమతి: ఎమ్మెల్యే స్వంత సంస్థాగత నిధుల ద్వారా సైకిళ్లు కొనుగోలు చేసి సాధికారుల చేతుల ద్వారా విద్యార్థులకు అందజేసారు.

**ఎమ్మెల్యే పర్యవేక్షణా వ్యాఖ్యలు**

మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మాట్లాడుతూ, ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు ఉన్నత లక్ష్యాల సాధనలో మరిన్ని ప్రేరణలు కల్పిస్తామని తెలిపారు. ప్రతిభగల విద్యార్థుల భవిష్యత్ విద్యాభ్యాసానికి దీన్ని బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మానసిక వికాస శిక్షణ, పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్నామని, ఈ సంవత్సరంనుంచి ప్రత్యేకంగా సైకిళ్ళు పంపిణీ చెయ్యడం **నిర్ణయించామని చెప్పారు.**

**విద్యారంగ అభివృద్ధికి సంబంధించి వ్యాఖ్యలు**

ఎమ్మెల్యే తెలియజేశారు: "పదో తరగతి జీవితం మలుపు తిప్పే కీలక దశ. ఫలితాలే భవిష్యత్ విద్యాభ్యాసానికి పునాది. లక్ష్యాన్ని నిర్ణయించి కష్టపడి చదువుకుంటే సాధించవచ్చు." ప్రతిభ కనబరించిన విద్యార్థులను సమాజం ఎదుగుదలకు ప్రోత్సహించాల్సిన బాధ్యతగా ఆయన గుర్తుచేశారు.స్థానిక స్పందనలు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్‌లు ఎమ్మెల్యే సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ



ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్లు, కారస్పాండెంట్లు, సీనియర్ నాయకులు ప్రజాశాఖలు పాల్గొన్నారు. సంగ్రహంగా పటాన్చెరు నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ప్రత్యేక మార్గదర్శకత్వంతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేపట్టిన 35 లక్షల రూపాయల సొంత నిధులతో 438 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం విద్యారంగ అభివృద్ధికి కొత్త చైతన్యం నింపిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# శ్రీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం క్విజ్ టర్మ్ 5 బహుమతుల ప్రధానం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భూర్గంపహాడ్ మండలం సారపాక తాళ్లగుమ్మూరు లోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం టర్మ్ 5 క్విజ్ కి సంబంధించిన బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవులపల్లి సాయి కిరణ్ శర్మ మాట్లాడుతూ శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం స్థాపించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టర్మ్ 5 లో 350 మెంబర్స్ పాల్గొనగా మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను, 80 మెంబర్స్ అత్యధిక మార్కులు సాధించినందుకు గాను వారికి ప్రత్యేక బహుమతులను అందజేయడం జరిగిందని, మా శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం తరపున ఇప్పటివరకు విజయవంతంగా 5 టర్ములను పూర్తి చేసుకున్నామని, పురాణాలకు సంబంధించినటు వంటి ప్రశ్నలను ఇచ్చి వారిలో మంచి జ్ఞానాన్ని సంపాదించుకునేలా కృషి చేసాము అని, ముందు కూడా మంచి కార్యక్రమాలు చేస్తూ ఆధ్యాత్మికంగా అందరిని తయారు చేయడమే మా లక్ష్యం అని తెలియజేశారు. జులై నెలలో టర్మ్ 6 కూడా ప్రారంభం అవుతుందని ఔత్సాహికులు ఎవరైతే ఉన్నారో ప్రతి ఒక్కరూ మీ పేరును నమోదు చేసుకొని ఆధ్యాత్మికంగా అందరూ ఎదగాలని ఆయన కోరారు. శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం క్విజ్ టర్మ్ - 5 లో ప్రథమ విజేత - 86/100 బెల్లకొండ అనురాధ దేవి తాళ్లగొమ్మూరు, ద్వితీయ విజేత - 80/100 ఆకుమల్ల లక్ష్మి సారపాక,తృతీయ విజేతలు - 78/100 , పోల్ల భవాని, బొడ్డు ఇందు ప్రియా సారపాక వీరికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి భద్రాచలం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల నారాయణ చార్యులు చేత అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, కళ్యాణ్, హనుమంతు, రవికిరణ్, రాజు, వంశీ, గోవర్ధన్, మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు.

# పేద కుటుంబాలను పీల్చి పిప్పి చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్

**యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. అడ్డగోలు ఫీజు వసూళ్లను నియంత్రించాలి**

**సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు: సైదా నాయక్ బానోత్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** బూర్గంపహాడ్ మండలం సేవాలాల్ సేన సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు సమావేశం నిర్వహించడం జరిగింది. స్కూల్స్ అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఐటీడీ పరిధిలో ఉన్న హాస్టల్ గిరిజన పిల్లలకు నాణ్యత మైన భోజనం అందించాలని కొన్ని హాస్టల్లో కొంతమంది వార్డెన్లు మిను చాటును పాటించకుండా నాణ్యతమైన భోజనాలు పెట్టకుండా పాటిస్తా ఉన్నారు. సేవాలాల్ సేన విద్యార్థి సేన అధ్యక్షులు సైదా నాయక్ బానోత్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం జిల్లాలోని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని చెప్పారు. పాఠ్యపుస్తకాలు, ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను అడ్డంగా దోపిడీ చేస్తూ.. వేలాది రూపాయలను అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ 25% ఉచిత విద్య అందించాలని ప్రవేట్ పాఠశాల మెనూ బోర్డులో అధిక ఫీజులు ఎల్కేజీ నుండి పదో తరగతి దాకా అధిక ఫీజులు బోర్డు పెట్టాలని మరియు ప్రైవేట్ పాఠశాల.. ఎల్కేజీ నుంచి 5వ తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు వసూలు చేస్తున్నారని చెప్పారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి పుస్తకాల కోసం రూ.6వేల నుంచి రూ.8500 వరకు, యూనిఫాంకు రూ.5 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు బిల్ అడిగితే



బిల్లులు ఇవ్వకుండా ఆడిటింగ్ కు దొరకకుండా, తమవద్ద వున్న తాత్కాలిక బుక్కుల్లో వ్రాసుకుంటూ. ఏజెన్సీ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు. జి ఎస్ టి బిల్లును మాత్రం ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం విచారకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు మండలాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని, ధన దాహార్తికి తమరు స్పందించి అడ్డుకట్ట వేయాలని కోరారు. విద్యార్థుల తల్లి తండ్రుల బలహీనతను ఆసరాగా తీసుకోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. వీరిపై జిల్లా విద్యాశాఖ అధికారి, ఈకమర్షియల్ టాక్స్ ఉన్నత అధికారులకు, ఆదాయ పన్ను శాఖ అధికారులకు మండల, జిల్లా అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు..

## భారతి నగర్ డివిజన్ లో ఎస్.ఐ.ఆర్ ఓటర్ డేటా పరిశీలన శిక్షణ కార్యక్రమం



**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20 :** పటాన్‌చెరు నియోజకవర్గంలో భారతి నగర్ డివిజన్ హెచ్ ఐ జి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ఓటర్ డేటా పరిశీలన శిక్షణ కార్యక్రమానికి హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి.పటాన్‌చెరు నియోజకవర్గంలో భారతి నగర్ డివిజన్ హెచ్ ఐ జి కమ్యూనిటీ హాల్‌లో అధికారులు నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ ) శిక్షణ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సార్ ఓటర్ డేటా, ఓటర్ల వివరాల పరిశీలన ప్రక్రియపై చర్చించి, బూత్ లెవల్ ఏజెంట్ల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా నిజమైన అర్హులైన ఓటర్ల పేర్లు కొనసాగించాలని, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వ్యక్తుల పేర్లు, వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని ఆదర్శ్ రెడ్డి సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా అందరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సర్కిల్ మాజీ అధ్యక్షులు పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బీరంగూడలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన.. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులు





**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20 :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తన సతీమణి, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో కలిసి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేళ వాకర్లకు టీ షర్ట్ పంపిణి

**మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పంపిణి**

**ఓల్డ్ బోయిన్పల్లి, జూన్ 20,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం బోయిన్‌పల్లి శ్రీ కృష్ణస్వామి ఫుట్ బాల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న



యోగా దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో వాకర్లకు 60 వైట్ టీ-షర్టులను పంపిణీ చేశారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్ (రాజు), కిరణ్ కుమార్ గౌడ్, లింగన్న, ఎడ్ల ప్రభాకర్, సంతోష్ శర్మ, మహేష్ శర్మ, సిద్దిరాం రెడ్డి, శీను ముదిరాజ్, భరత్, ప్రమోద్, చందు లాల్, భారత్ ఫిట్‌నెస్ హబ్ సభ్యులు, వాకర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ కాలుష్యంపై అధికారుల సీరియస్ సమీక్ష

**బయ్యారంలో పెరుగుతున్న కాలుష్యం పై అనేకమార్లు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు, రైతులు**

**రెండు నెలల్లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సీఈ కి ఆదేశం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ప్రజలు చేసిన ఫిర్యాదుకు స్పందించిన కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఇటీవల వచ్చిన నమూనా ఫలితాల్లో కాలుష్య స్థాయిలు నిర్దేశిత ప్రమాణాలను మించాయని తేలడంతో అధికారులు సీరియస్‌గా స్పందించారు. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ శాఖ ఐఏఎస్ అధికారి గగులోతు రవి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న నాయక్ హాజరయ్యారు. ఫిర్యాదు చేసిన ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పినపాక మండలం ప్రజలు ప్లాంట్ వల్ల ఏర్పడుతున్న కాలుష్యానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను అధికారులకు చూపించారు. కాలుష్య స్థాయిలు అన్ని పరిమితులను దాటడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని వారు వివరించారు. నివేదికలపై స్పష్టత కోసం కాలుష్య నియంత్రణ శాఖ అధికారి జవాహర్‌ను సంప్రదించగా, సేకరించిన నమూనాల పరీక్షా నివేదికలు పూర్తిగా ప్రామాణికమైనవేనని, ప్రస్తుత కాలుష్య పరిస్థితి సంతృప్తికరంగా లేదని ఆయన స్పష్టం చేశారు. నివేదికల్లో ఎలాంటి అవకతవకలు లేవని కూడా ధృవీకరించారు. ఈ సందర్భంగా బిటిపిఎస్ సిఈ బిచ్చన్న నాయక్‌కు వచ్చే రెండు నెలల్లోపు కాలుష్యాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని ఐఏఎస్ అధికారి గగులోతు రవి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పరిస్థితి మెరుగుపడకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఈ అంశాన్ని జెన్కో సిఎండి దృష్టికి తీసుకెళ్లాలని, ఉన్నత స్థాయిలో కూడా సమీక్ష జరగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఫిర్యాదుపై అధికారులు స్పందించి కాలుష్య నియంత్రణకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాబోయే రెండు నెలల్లో కాలుష్య పరిస్థితిలో ఎలాంటి మార్పులు వస్తాయనే అంశంపై ప్రజలు నిఘా కొనసాగించాలని నిర్ణయించారు.




# మాట ఇచ్చి రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, నారాయణ ఖేడ్ :**
శనివారం నాడు నారాయణఖేడ్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో రైతులకు ఎన్నో గొప్ప హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయి లో అమలు చేయకుండా రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని మండిపడ్డారు. రైతు బంధు, పంటల కొనుగోలు, బోనస్, ఎరువుల సరఫరా, సాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు... ఇలా ప్రతి విషయంలో రైతాంగాన్ని మోసం చేస్తూ వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. రైతు



చెమటతో పండించిన ప్రతి గింజకు విలువ ఇవ్వాల్సిన ప్రభుత్వం, రైతుల కష్టాలను పట్టించుకోకుండా ప్రచారాలతో కాలం గడుపుతోందని అన్నారు. రైతు కన్నీళ్లతో రాజకీయాలు చేసే ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గట్టి సమాధానం చెబుతారని హెచ్చరించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన రైతుల ప్రయోజనాలకు పూర్తిగా వ్యతిరేకమని, రైతులపై అదనపు భారం మోపే ఇటువంటి నిర్ణయాలను రైతాంగం ఎప్పటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బాండ్ పేపర్లపై రాసిచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఇప్పుడు ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ఇతర సబ్సిడీలు భారీ ఎత్తున ఇచ్చామని చెబుతున్న ఎమ్మెల్యే ... నిజంగా ఎంతమందికి, ఏ పథకం కింద, ఎంత విలువైన సబ్సిడీలు అందించారో లబ్ధిదారుల పేర్లతో సహా ప్రజల ముందుంచాలని మాజీ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. "ప్రచారంతో కాదు... పనితో ప్రజల విశ్వాసం సంపాదించాలి. రైతులను మోసం చేసే ప్రభుత్వాలకు రైతాంగమే గుణపాఠం చెబుతుంది. రైతు గౌరవాన్ని కాపాడేది, రైతు సంక్షేమాన్ని నిజంగా అమలు చేసేది భారత రాష్ట్ర సమితి మాత్రమే" అని భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా మరియు పితృ దినోత్సవ వేడుకలు

**ఓల్డ్ బోయిన్పల్లి రెయిన్‌బో స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఓల్డ్ బోయిన్పల్లి, జూన్ 20, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
రెయిన్‌బో స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ యోగా గురువు బాలరాజు, రిటైర్డ్ డీఈఓ రామ్‌కిషన్, ఏబీవీపీ సికింద్రాబాద్ కన్వీనర్ బాలకృష్ణ హాజరై యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సందేశం అందించారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. రెయిన్‌బో స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగూర్ బాబు, ప్రిన్సిపాల్ దివ్య భారతి, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఆసక్తితో పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది అని అతిథులు పేర్కొన్నారు.




# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క....

**మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి.....**

**ఆలేరు పట్టణంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మినీ ప్రాంగణం ప్రారంభోత్సవం....**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మినీ ప్రాంగణాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.... మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, చిన్న వ్యాపారాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మినీ ప్రాంగణం ద్వారా మహిళా సంఘాలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ కావడానికి ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ఆలేరు నియోజకవర్గంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు









# మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఈఎస్ఐ ఆసుపత్రిని పరిశీలించిన కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20 :**
పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రితో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలో పేషంట్స్ కు అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, మౌలిక వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులు మరియు సిబ్బంది పనితీరును మంత్రి వివేక్ వెంకటస్వామి, కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి పరిశీలించారు. పేషంట్స్ తో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేషంట్స్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఇప్పుక లాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో యోగ డే వేడుకలు

**అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా జీఎన్ఆర్ హాస్పిటల్‌లో కార్యక్రమ నిర్వహణ**



**సికింద్రాబాద్, జూన్ 20, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
దేశ యువత సంపూర్ణ ఆరోగ్యానికి యోగాసనాలు అత్యంత అవసరం జి. నరేందర్ రెడ్డి. దేశ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే నిత్యం యోగాసనాలు చేయడం అత్యంత అవసరమని జీఎన్ఆర్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జి. నరేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జీ.ఎన్.ఆర్ హాస్పిటల్‌లో ఇప్పుక లాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యం లో శనివారం ప్రత్యేక కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలలో యోగా ఒక అవిభాజ్య భాగమని పేర్కొన్నారు. మన దేశానికి చెందిన యోగాను ప్రపంచ దేశాలకు పరిచయం చేయడం గర్వకారణమని, నేడు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ప్రతి భారతీయుడికి ఆనందాన్ని కలిగించే విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి యోగా ఎంతో ఉపయుక్తమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో యువత ఎదుర్కొంటున్న ఒత్తిడిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేందుకు యోగా అద్భుత సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఇప్పుక లాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో యోగ మాస్టర్ జి. ఆర్. నారాయణ నిర్వహించిన యోగా జి.ఎన్.ఆర్ హాస్పిటల్స్ డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి....

**అనుమతులు లేని విద్యా సంస్థలను మూసివేయాలి....**

**యాదగిరిగుట్ట ఎంఈఓ కి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వినతి...**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ యాదగిరిగుట్ట ఎంఈఓ కార్యాలయంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఓగ్గ మల్లేష్ వినతి పత్రం సమర్పించారు. విద్యా హక్కు చట్టం అమలు చేయడంతో పాటు అనుమతులు లేని విద్యా సంస్థలను మూసివేయాలని వినతిలో పేర్కొన్నారు, అంతేకాకుండా పాఠశాలలో స్టేషనరీ వ్యాపారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు దర్శనం విజయ్ కుమార్, కర్రే చంద్రశేఖర్, మోటే శేఖర్, ఆతుకూరి ఐలేష్, కదూరి కరుణాకర్, గోపి వంశి, మోటే సురేష్, కర్రె మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు

## మురుగు నీటి వ్యవస్థ తీరు మరేనా..

### అధికారుల చిన్న చూపు.?

**రామ్ రెడ్డి కాలనీలోని రోడ్డుపై మురుగు నీరు, అధికారుల నిర్లక్ష్యం**



**బోయిన్పల్లి, జూన్ 20,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వార్డు నెం 6 మర్రి రామ్ రెడ్డి కాలనీ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద గల కాలనీ ప్రధాన రోడ్డులో మురుగు నీటి వ్యవస్థ ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా మురుగునిరు కాలువల నుండి బయటకు వచ్చి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని కాలనీ ప్రజలు హైదరాబాద్ పల్స్ పత్రిక ద్వారా తెలిపారు. సంవత్సరాలు గడుస్తున్నా సమస్యను పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందని చిన్న చినుకులు పడితేనే ఇలా అవుతుంది ఇంకా ముందు వచ్చే వర్షాకాలంలో పరిస్థితులు ఎలా ఉంటాయో కాలనీ వాసుల్లో భయందోళనలు కలుగుతున్నాయని వాపోతున్నారు. వర్ష కాలంలో ఓల్డ్ బోయినపల్లి చౌరస్తా నుండి వరద ప్రభావం నల్ల పోచమ్మ గుడి వరకు చేరి అక్కడ నుండి ఎటు వెళ్లాలో తేలిక కాలనీలోకి వస్తుందని, ఇప్పటికైనా కంటోన్మెంట్ బోర్డు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు కాలనీ అధ్యక్షులు సమస్యను పరిష్కారం అయ్యేలా కృషి చేయాలనీ పలువురు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో వరుణయాగం..!

- వర్షాల కోసం ప్రత్యేక పూజలు
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, ఝరాసంగం :**
వర్షాలు సమృద్ధిగా కురిసి, ఖరీఫ్ సీజన్లో పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శనివారం సాయంకాల సమయంలో వరుణయాగం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ యజ్ఞంతో పాటు జ్యోతిర్లింగాలకు అఖండ జలాభిషేకం ప్రారంభించారు. గణపతి హోమం, రుద్రాభిషేకం, నవగ్రహ పూజ, ప్రత్యేక హారతులు, వేద పారాయణం నిర్వహించారు. వరుణయాగానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరై యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు ఎమ్మెల్యే మాణిక్‌రావును ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్ రాజు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశం, తుకారాం, వేద పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## హస్మత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**



**హస్మాత్ పేట్, జూన్ 20, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి 264 డివిజన్ హస్మత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి పాల్గొని మాట్లాడుతూ యోగాను పతంజలి మహర్షి 5000 సంవత్సరాల పూర్వం ఈ ప్రపంచానికి అందించారని దైనందిక జీవితంలో మానసిక ఒత్తిడులు తట్టుకుని ఉరుకుల పరుగుల జీవితంలో ఆనందమయ జీవితం గడపాలంటే శారీరక మానసిక దృఢత్వం అవసరం అని మనమందరం యోగాభ్యాసంలో భాగంగా ప్రతిరోజు ధ్యానం తప్పక ఆచరించాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సభ్యులు బాబు రావు రాంకిషన్ జీ బాలరాజ్, యోగానంద రాజు మరియు స్వయం సేవక్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత దారుణం.. ప్రియుడితో గడుపుతున్న సమయంలో ఏడ్చినందుకు కొడుకును చంపిన తల్లి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, తెలంగాణ డెస్క్:** రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. ప్రియుడితో గడిపేందుకు అడ్డు వస్తున్నాడని కన్నకుమారుడిని తల్లే హత్య చేసింది. ఈ ఘటన మేడ్చల్ జిల్లా కీసరలో చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన జ్యోతి, స్వామి భార్య భర్తలు. వీరికి నాలుగేళ్ల కూతురు, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. ఉపాధి నిమిత్తం వీరు మేడ్చల్ జిల్లా కీసరలో నివాసం ఉంటున్నారు. స్వామి క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా జ్యోతి ఇంటి వద్దనే ఉంటూ పిల్లలను చూసుకుంటోంది.అయితే జ్యోతికి పెళ్లికి ముందు నుండే యాదాద్రి భువనగిరి జిల్లా మాదాపూర్ గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడితో వివాహేతర సంబంధం ఉంది. పెళ్లి తరవాత కూడా జ్యోతి నవీన్ తో ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే గత నెల 29న ప్రియుడు ఇంటికి రాగా ఇద్దరూ ఏకాంతంగా గడిపారు. ఆ సమయంలో జ్యోతి రెండేళ్ల కుమారుడు ఏడవడంతో ప్రియుడు నవీన్ కు కోపం వచ్చింది. ఏడుపు బయటకు వినిపిస్తే సమస్య అవుతుందని ఆ పిల్లాడిని చంపేద్దామని నవీన్ జ్యోతికి చెప్పాడు. ప్రియుడు చెప్పినట్టుగానే కామంతో కళ్లు మూసుకుపోయిన జ్యోతి కుమారుడిని నేలకేసి అత్యంత దారుణంగా కొట్టింది.దీంతో పిల్లాడు అక్కడిక్కడే మరణించాడు. భర్త ఇంటికి వచ్చిన తరవాత బాబు ఫిట్స్ వచ్చి చనిపోయాడని నమ్మించింది. బంధువులను కూడా జ్యోతి అలాగే నమ్మించడంతో అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఆ తరవాత భార్య ప్రవర్తనలో మార్పు రావడంతో భర్త స్వామి నిలదీశాడు. కుటుంబ



సభ్యులతో పంచాయితీ పెట్టించాడు. భర్త, కుటుంబ సభ్యులు పదేపదే జ్యోతిని నిలదీయడంతో తానే కుమారుడిని చంపినట్టు ఒప్పుకుంది. భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాబు డెడ్ బాడీని బయటకు తీసి పోస్ట్ మార్టం నిర్వహించారు. కసాయి తల్లిని అరెస్ట్ చేయగా ఆమె ప్రియుడు నవీన్ పరారీలో ఉన్నాడు.

## దేశవ్యాప్తంగా 16 రకాల మందులపై తక్షణ నిషేధం.. లిస్ట్ ఇదే

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, సెంట్రల్ డెస్క్:**
దేశవ్యాప్తంగా వైద్య రంగాన సరికొత్త సంచలనం రేపుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఔషధాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో.. దేశంలో విస్తృతంగా వాడుకలో ఉన్న 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందులపై తక్షణమే అమల్లోకి వచ్చేలా దేశవ్యాప్త నిషేధం విధించింది. ఈ మందుల వాడకం వల్ల ఎలాంటి అదనపు వైద్య ప్రయోజనాలు లేవని, పైగా వీటివల్ల రోగులకు రిస్క్ పెరిగే అవకాశం ఉందని శాస్త్రీయ సమీక్షల్లో తేలడంతో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940 లోని సెక్షన్ 26ఏ ప్రకారం ఈ నిర్ణయాన్ని అధికారికం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు.

**అసలు ఈ కాంబినేషన్ మందులంటే ఏమిటి?**
రెండు లేదా అంతకంటే ఎక్కువ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రేడియంట్స్ (ఔషధాల మిశ్రమం) ఒకే మోతాదులో (సింగిల్ టాబ్లెట్ లేదా సిరప్ రూపంలో) కలిపి తయారు చేసే వాటిని 'ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్' మందులు అంటారు. ఈ తరహా ఔషధాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు 'డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు' ఒక నిపుణుల



కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మార్కెట్లో ఉన్న మందులను క్షుణ్ణంగా పరిశీలించి.. ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు, వైద్యపరమైన సమర్థన లేని, హానికరమైన 16 కాంబినేషన్లను గుర్తించి బ్లాక్ లిస్టులో పెట్టింది.

**నిషేధిత జాబితాలో ఉన్న ప్రముఖ మందులు ఇవే..**
కేంద్ర ప్రభుత్వం నిషేధించిన ఈ 16 రకాల ఔషధాల జాబితాలో మనం నిత్యం వాడే పలు యాంటీబయాటిక్స్, నొప్పుల నివారణ మందులు (పెయిన్ కిల్లర్స్), గ్యాస్ట్రిక్, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి..

**యాంటీబయాటిక్స్:**
అమోక్సిసిలిన్ విత్ సెర్రాటియోపెప్టిడేస్; అమోక్సిసిలిన్, సెర్రాటియోపెప్టిడేస్, లాక్టోబాసిల్లస్ స్పోరోజెనస్; సెఫురోక్సిమ్ విత్ సెర్రాటియోపెప్టిడేస్ వంటి అత్యధికంగా వాడే యాంటీబయాటిక్ కాంబినేషన్లు.

**పెయిన్ కిల్లర్స్ అండ్ ఇతర అలవెన్సులు:**
ఎసిటైల్ సాలిసిలిక్ యాసిడ్‌తో ఇథోహెప్టాజైన్ మిశ్రమం; డైసైక్లోమైన్, పారాసిటమాల్, క్లిడినియం బ్రోమైడ్ కాంబినేషన్లు.

**చర్మ సౌందర్య లోషన్లు/క్రీములు:**
కలబంద (అలోవెరా లేదా అలో ఎక్స్‌ట్రాక్ట్)తో విటమిన్-ఇ, జోజోబా ఆయిల్, ఆరెంజ్ ఆయిల్, వీట్ జెర్మ్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్ వంటివి కలిపి తయారుచేసే పలు డెర్మటోలాజికల్ లోషన్లపై కూడా కేంద్రం నిషేధం విధించింది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!**
మార్కెట్‌లో అందుబాటులో ఉండే మందులు శాస్త్రీయ ఆధారాలతో, ప్రజలకు సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఈ 16 రకాల మందుల తయారీ, అమ్మకాలు, పంపిణీ మరియు సరఫరాను తక్షణమే నిలిపివేయాలని ఫార్మా కంపెనీలు, ఇంపోర్టర్లు, డిస్ట్రిబ్యూటర్లను ఆదేశించింది. రాష్ట్రాల స్థాయిలోని డ్రగ్ కంట్రోల్ సంస్థలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు అలర్ట్ అయి, ఈ నిషేధ ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలని కేంద్ర ఆరోగ్య శాఖ కఠిన ఆదేశాలు జారీ చేసి

## ప్రభుత్వ భూమి కాపాడాలని...తిరుమలగిరి ఎమార్వో ఆఫీస్ ముందు బీ.ఆర్.ఎస్ పార్టీ ధర్నా

### కంటోన్మెంట్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

తిరుమలగిరి, జూన్ 20,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
సర్వే నె. 157/1 లోని ఎనిమిది ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కాపాడి పేదలకు 6000 వేలు ఇందిరమ్మ ఇళ్లలు నిర్మించాలని కోరుతు తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు మన్నే క్రీశాంక్ గజ్జెల నాగేష్, కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత లతో కలిసి శనివారం తిరుమలగిరి మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ సభ్యులు, బీ.ఆర్.ఎస్. పార్టీ నేతలు ధర్నాలో పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు ధర్నా సందర్బంగా శుక్రవారం రాత్రి నుంచి పోలీసులు గృహనిర్బంధాల కోసం ఎంత ప్రయత్నించినా కంటోన్మెంట్ బి.ఆర్.ఎస్ నాయకుల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి విజయవంతం చేసారు. 800 కోట్ల విలువ గల 8 ఎకరాల ప్రభుత్వ భూమిని షాపింగ్ మాల్ కోసం కబ్జాదారులకు కాంటోన్మెంట్




ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు.

## జాతీయ మెగా లోక్-అదాలత్‌కు అపూర్వ స్పందన - 3050 కేసుల్లో రాజీ

**సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ: 1.70 కోట్లు తిరిగి బాధితులకు అందేలా కోర్ట్ ఆదేశాలు.**

**అద్భుత సమన్వయం, అంకితభావంతో లోక్-అదాలత్‌ను సక్సెస్ చేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, సంగారెడ్డి ప్రతినిధి:**
జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి 600- ఐపిసి కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని, 1318- ఇ-పెట్టి, 1132 - డిడి కేసులలో అడ్మిషన్ / జరిమాజన విధించడం జరిగింది.సైబర్ నేరాలకు సంభందించి జిల్లాలో నమోదైన 84 సైబర్ క్రైమ్ కేసులలో రూ: 1.60 కోట్లు, ఎఫ్ఐఆర్ లేకుండా 83 కేసులలో 10 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు కోర్ట్ నుండి అనుమతి పొందడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు సమఉజ్జులు ఉంటారని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడడం ఉత్తమం అన్నారు.జిల్లా పోలీసుల అత్యుత్తమ పనితీరును కొనియాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో జిల్లా పోలీసులు




కనబరిచిన అసాధారణ ప్రతిభను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. విధి నిర్వహణలో వారి అంకితభావం, సమన్వయం, సేవా దృక్పథం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అత్యుత్తమ పనితీరు జిల్లా పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఎస్పీ తెలిపారు.జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, డి4సి- డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, లైజనింగ్ అధికారి సత్యనారాయణ ఎస్ఐ, కోర్ట్ డ్యూటీ అధికాలు, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# దేశ రాజధానిలో దారుణం... మగపిల్లలైతే రూ.8 లక్షలు, ఆడపిల్లలకైతే సగం ధర!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, న్యూఢిల్లీ:** దేశ రాజధాని నగరంలో పసిగుడ్డుల అక్రమ రవాణా, విక్రయాలు సాగిస్తున్న ఒక ముఠా గుట్టును ఢిల్లీ పోలీసులు రట్టు చేశారు. సంతానం లేని దంపతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని, పసిబిడ్డలను వస్తువుల్లా అమ్ముతున్న ఒక భారీ అంతరాష్ట్ర 'బేబీ ట్రాఫికింగ్' నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ దందాలో మగపిల్లలకు, ఆడపిల్లలకు వేర్వేరుగా రేట్లు కట్టి వ్యాపారం చేస్తుండటం కలకలం రేపుతోంది. ముఠా సభ్యులు మగ నవజాత శిశువులను రూ.6 లక్షల నుండి రూ. 8 లక్షల వరకు విక్రయిస్తుండగా, ఆడపిల్లలను అందులో సగం ధరకే (రూ. 3 నుండి 4 లక్షలు) అమ్ముతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

**ఆసుపత్రి కేంద్రంగా దందా.. డాక్టర్ అరెస్ట్..**

నార్త్ వెస్ట్ ఢిల్లీలోని రోహిణి పరిధిలో ఓ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ కేంద్రంగా ఈ దందా సాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దందాకు సూత్రధారి అయిన ఆసుపత్రి యజమానితో పాటు మొత్తం 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి బారి నుండి ఐదుగురు పసికందులను (ఐదు రోజుల నుండి నాలుగు నెలల వయసు గలవారు) సురక్షితంగా రక్షించారు. ఈ ముఠా ప్రధానంగా రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని పేద కుటుంబాలు, గిరిజన ప్రాంతాల నుండి తక్కువ ధరకు (రూ.20 వేల నుండి లక్ష రూపాయల లోపు) పసిపిల్లలను కొనుగోలు చేసేది. గుజరాత్‌కు చెందిన ఓ మహిళ ప్రధాన సప్లయర్ ద్వారా ఈ పిల్లలను కార్లలో ఢిల్లీకి తరలించేవారు. పోలీసులకు లేదా తనిఖీల్లో అనుమానం రాకుండా ఉండేందుకు కార్లలో ఒక పురుషుడు, స్త్రీ కలిసి భార్యాభర్తల్లా నటిస్తూ పిల్లలను మోసుకొచ్చేవారని దర్యాప్తులో తేలింది.

**ఫేక్ బర్త్ సర్టిఫికెట్లతో అక్రమ దత్తత..**

పిల్లలను కొనుగోలు చేసిన దంపతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు డాక్టర్ తన ఆసుపత్రిలోనే ఫేక్ డెలివరీ రికార్డులు, నకిలీ పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలను సృష్టించేవాడు. ఒక కేసులో గ్వాలియర్‌కు చెందిన దంపతులకు మగపిల్లాడిని అమ్మడమే కాకుండా, మరో లక్ష రూపాయలు ఇస్తే ఆడపిల్లని కూడా ఇస్తామని, కవల పిల్లలు పుట్టినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఇచ్చారు. ఢిల్లీలోని పహార్ గంజ్ ప్రాంతంలో ఒక మహిళ వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు పసిపిల్లలతో తిరుగుతుండటాన్ని గమనించిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు



కస్టమర్లలా నటిస్తూ ముఠా సభ్యులను సంప్రదించారు. రూ.5 లక్షలకు మగపిల్లాడిని అమ్మేందుకు ఒప్పందం కుదుర్చుకుని, అడ్వాన్స్ ఇస్తుండగా ముఠా ప్రధాన నిర్వాహకురాలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె ఇచ్చిన సమాచారంతో మిగతా 12 మందిని నెట్‌వర్క్‌ను అరెస్ట్ చేశారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా సాగుతున్న ఈ దందాలో ఇప్పటివరకు సుమారు 300 మందికి పైగా పసిపిల్లలను విక్రయించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ముఠాకు సంబంధించిన పూర్తి ఆర్థిక లావాదేవీలు మరియు మిగతా పిల్లల వివరాలకై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# భారతీయులకు అలర్ట్.. యూఏఈలో భారత వీసా, పాస్‌పోర్ట్ సేవలకు బ్రేక్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, సెంట్రల్ బ్యూరో:** యూఏఈలోని ప్రవాస భారతీయులకు కీలక గమనిక. జూన్ 26 నుంచి 30వ తేదీ వరకు (ఐదు రోజుల పాటు) యూఏఈలో భారత పాస్‌పోర్ట్, వీసా, అటెస్టేషన్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. సేవలు అందించే కాంట్రాక్టును జూలై 1 నుంచి కొత్త సంస్థకు అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ విరామం ప్రకటించినట్లు అబుదాబిలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

**కొత్త సంస్థ చేతికి బాధ్యతలు..**

జూలై 1 నుంచి ఈ సేవల బాధ్యతను 'అల్ హింద్ టూర్స్ అండ్ ట్రావెల్స్' సంస్థ తీసుకోనుంది. ఇందుకోసం జూలై 1న కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను లాంచ్



చేయనున్నారు. ఏడు ఎమిరేట్స్‌లో మొత్తం 16 కేంద్రాల ద్వారా వీరు సేవలు అందిస్తారు.

**పాత దరఖాస్తుల గడువు**

ప్రస్తుతం పాస్‌పోర్ట్, వీసా సేవలు అందిస్తున్న 'బీఎల్ఎస్ ఇంటర్నేషనల్', అటెస్టేషన్ సేవలు చూస్తున్న 'ఎస్‌జీఐవీఎస్ గ్లోబల్' సంస్థలు జూన్ 25 సాయంత్రం తర్వాత కొత్త దరఖాస్తులను స్వీకరించవు. అలాగే సాధారణ అపాయింట్‌మెంట్లు నిలిచిపోయినప్పటికీ, మెడికల్ లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు అబుదాబి ఎంబసీ లేదా దుబాయ్ కాన్సులేట్ జనరల్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. అత్యవసర సేవలకు టోల్ ఫ్రీ నెంబర్: 800 ఇండియా (800 46342), వాట్సాప్ o971 54 309 0571 మార్గాల ద్వారా అధికారులను ఆశ్రయించవచ్చని పేర్కొన్నారు. సేవల మార్పుకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం భారత ఎంబసీ లేదా కాన్సులేట్ అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే అనుసరించాలని అధికారులు సూచించారు

# 45 సంవత్సరాల నుండి యోగా చేస్తున్న కొత్తకొండ రంగారావు....

**రాజపేట యోగా గురువుగా గుర్తింపు....**

**వేల మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచిన రాజపేట వాసి......**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యోగ కు ప్రత్యేక గుర్తింపు ఉన్న రాజాపేట వాసి కొత్తకొండ రంగారావు 45 సంవత్సరాల నుండి నిరంతరం యోగా కొనసాగిస్తూనే ఉన్నారు. 1971లో జన్మించిన ఆయన రాజపేటలో ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో అప్పటి పాఠశాల గురువులు యోగాసనాలు నేర్పించగా తాను కూడా తన తొమ్మిదవ ఏట నుండి యోగాసనాలు చేస్తూనే ఉన్నారు. అప్పటి పాఠశాల గురువులు రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, భూషణమైన రాజమల్లయ్య లు వేకువ జామునే యోగాసనాలు నేర్పించే వారు. 1980 సంవత్సరం నుండి







యోగాసనాలు చేస్తున్న రంగారావు ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం సమయంలో కూడా విద్య పూర్తయి వ్యాపారంలో కొనసాగిస్తున్న సమయంలో ఇప్పటివరకు యోగాసనాలు చేస్తూనే ఉన్నారు. అంతేకాకుండా యోగ వల్ల కలిగే లాభాలు ప్రయోజనాలను వివరిస్తూ ఉన్నత పాఠశాలలో వేలాదిమంది విద్యార్థులకు యోగా నేర్పిస్తూ శ్రద్ధ కలిగేలా వివరించారు. గత పది సంవత్సరాల నుండి అనేక ఉన్నత పాఠశాలలో యోగా గురువుగా రంగారావు యోగాసనాలు నేర్పించారు. ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలోని 50 కి పైగా ఉన్నత పాఠశాలలో యోగ నేర్పించారు. 57 సంవత్సరాలు ఉన్న రంగారావు 45 సంవత్సరాలకు పైగా నిత్యం యోగా చేస్తున్నారు. 20 కి పైగా యోగాసనాలను అవలీలగా చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికీ తన శరీరం రబ్బర్ లా ఎక్కడికక్కడ వంగిపోతుంటాయి. రాజపేట యోగా గురువుగా పిలవబడుతున్న కొత్తకొండ రంగారావు వీలైనప్పుడల్లా రాజపేటలోని విద్యార్థులకు యోగాసనాలు నేర్పిస్తూ ఉంటారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు పాల్గొని యోగాసనాల ప్రయోజనాలను వివరిస్తారు. యోగాసనాలతో శరీర దారుఢ్యం ఆరోగ్యంతో పాటు జీవితకాలం పెంచుకోవచ్చని, జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు నిత్యం చురుకుదనం యోగ వల్ల ఉంటుందని రంగారావు వివరిస్తూ యోగాతో కొన్ని దీర్ఘకాలిక వ్యాధులను దరిచేయకుండా చేయవచ్చునని వివరించారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు

# శ్రీ స్వామివారిని దర్శించుకుని, జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గంధమల్ల సురేష్

**పుట్టినరోజు సందర్భంగా శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్న సోషల్ మీడియా కన్వీనర్.....**

**ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న గంధమల్ల సురేష్....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల సురేష్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుట్టినరోజు సందర్భంగా శ్రీ స్వామివారిని స్వయంభులను దర్శించుకున్నా ఆనంతరం అష్టోత్తర స్వర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచన మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాజపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ





కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నర్సాపురం మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి, బిఆర్ఎస్ నాయకులు యెమ్మ భాస్కర్, బోనాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. రాజపేటలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోగా పలువురు పుష్పగుచ్ఛం పూలమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, అనేకమంది ఫోన్ ద్వారా నేరుగా సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

# రఘునాథపురంలో శ్రీ వారి పుష్కర బ్రహ్మోత్సవాలు....

## శాసనమండలి చైర్మన్ గుత్తాకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఉత్సవ కమిటీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్,20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డిని శనివారం రోజు వారి స్వగృహంలో కలిశారు. ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా రఘునాథపురం గ్రామంలో నిర్వహించనున్న శ్రీ స్వామి వారి పుష్కర బ్రహ్మోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా 24వ తేదీ బుధవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించబోయే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీరు కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వారిని రావాలని కోరుతూ శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఆయనకు ఆహ్వాన శుభ పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ రాచకొండ స్వామి, మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు సామల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# పెరుమాండ్ల సంకీసలో భక్తి పారవశ్యం.. ఘనంగా గంగమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం



**హైదరాబాద్ పల్స్, జూన్ 20, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామ తూర్పు బజార్ యాదవ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ప్రతిష్ఠా మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రతిష్ఠా మహోత్సవానికి ముందు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, మంత్రోచ్చారణలు నిర్వహించారు. అనంతరం గంగమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా తీసుకువచ్చారు. మంగళ వాయిద్యాలు, భక్తి గీతాలు, మహిళల కోలాటాలు, భక్తుల జైజై ధ్వానాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. గంగమ్మ తల్లి గ్రామ ప్రజలను సకల ఆపదల నుంచి కాపాడి, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, పంటల సమృద్ధి ప్రసాదించాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తూ భావితరాలకు అందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరిగింజ వెంకన్న, సోమనబోయిన రామకృష్ణ, ప్రసాద్, బాబు, జగదీష్, శ్రీకాంత్, బోయిన శ్రీను, వీరబాబు, కోడి వెంకట నారాయణ, సిరబోయిన శ్రీను, మేకల మల్లయ్య, సోమనబోయిన వెంకటేశ్వర్లు, గోపాలు, జనార్ధన్, కొరిగింజ శ్రీను, కృష్ణయ్య, వెంకట నరసయ్య, నరసింహారావు, సోమన బాబు, ప్రమోద్, కొండయ్య, రమేష్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ పల్స్, జూన్ 20, మహబూబాబాద్ ప్రతినిధి :** డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదా



శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అనుచరుడైన మాదా శ్రీనివాస్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న మాదా శ్రీనివాస్ సేవలను అభినందించారు. ఆయన మరింత కాలం ప్రజలకు సేవ చేస్తూ రాజకీయంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకోటి, మాజీ మున్సిపల్ చైర్మన్ వీరన్న, పట్టణ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్, గాజుల వేణు, పోటు జనార్ధన్, మున్నా, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 658 కేసులు పరిష్కరించి ఆదర్శంగా నిలిచిన జాతీయ లోక్ అదాలత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జడ్జి ఎం. హిమబిందు ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పెండింగ్ కేసులను పరస్పర రాజీ మార్గంలో పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో మొత్తం 658 కేసులు విజయవంతంగా పరిష్కారం అయినట్లు జడ్జి ఎం. హిమబిందు తెలిపారు. ప్రజలు సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో తమ వివాదాలను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. రాజీ మార్గంలో కేసుల పరిష్కారం వల్ల ఇరు వర్గాల మధ్య సత్సంబంధాలు కొనసాగడంతో పాటు న్యాయం త్వరితగతిన అందుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, సబ్ డివిజన్ ఎస్సైలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 23న అంతర్జాతీయ ఒలింపిక్ డే నిర్వహణకు ఏర్పాట్లు



**హైదరాబాద్ పల్స్, జూన్ 20, మహబూబాబాద్ ప్రతినిధి:** అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా జూన్ 23న నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం శనివారం కోరారు. ప్రపంచవ్యాప్తంగా క్రీడా చైతన్యాన్ని పెంపొందించడం, యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఒలింపిక్ డే నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థులు, యువతీ యువకులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, స్నేహభావం వంటి విలువలను పెంపొందిస్తాయని ఉపేంద్రం పేర్కొన్నారు. నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా సాధించాలని సూచించారు. ఒలింపిక్ ఉద్యమం అందించే శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం వంటి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని ఆయన కోరారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన యాదగిరిగుట్ట కురుమ సంఘం నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావు ని యాదగిరిగుట్ట మండల కురుమ సంఘం నాయకులు శనివారం రోజు కోకాపేట దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మ గౌరవ భవనం ఆంధ్ర నారాయణ విద్యాసంస్థలకు లీజుకి ఇస్తున్న అధికార పార్టీకి చెందిన బిర్ల ఐలయ్య కురుమ, ఎగే మల్లేశం కురుమ లు కురుమలకు, కురుమ సంఘలకు అన్యాయం చేస్తున్నారని ఆ అన్యాయాలను అసెంబ్లీలో మాట్లాడాలని మాజీ మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి వివరాలు తెలిపిన యాదగిరిగుట్ట కురుమ సంఘం నాయకులు అసెంబ్లీలో గత ప్రభుత్వం బిఆర్ఎస్ కురుమలను గుర్తించి కురుమలకు ఎమ్మెల్సీ పదవి మరియు సబ్సిడీ ద్వారా గొర్రెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కురుమలను పట్టించుకోపోగా కురుమల ఆత్మగౌరవాన్ని గంగలో కలుపుతున్నారని అన్యాయాన్ని దుర్మార్గలను అసెంబ్లీ లో మాట్లాడాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రె వెంకటయ్య కురుమ, తోటకూరి బీరయ్య కురుమ, మహేందర్ కురుమ, కర్రే శ్రీశైలం కురుమ, చిన్నం శ్రీకాంత్ కురుమ, కర్రే చంద్రశేఖర్ కురుమ, గౌడ కరుణాకర్ కురుమ, గవ్వల భాస్కర్, మోటే సురేష్ కురుమ, స్వామి కురుమ, కురుమ సంఘం మల్లాపురం శేఖర్ కురుమ, కర్రె మల్లేష్ కురుమ తదితరలు పాల్గొన్నారు

### మీరు కాకపోతే ఇంకెవరు ఆదుకుంటారు..?

# భారత్ ను వేడుకున్న ముస్లిం దేశం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20 :** గాజా, వెస్ట్ బ్యాంక్ పరిధిలోని పాలస్తీనా ప్రాంతాల్లో ఆరోగ్య రంగం అత్యంత దారుణమైన స్థితికి చేరుకుందని, తక్షణమే అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాలని భారత్ లోని పాలస్తీనా రాయబార కార్యాలయం అత్యవసర పిలుపునిచ్చింది. నిరంతర దాడులు, వైద్య మౌలిక సదుపాయాల ధ్వంసం, తీవ్ర ఆర్థిక ఆంక్షల వల్ల అక్కడి ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలే స్థితికి చేరిందని రాయబార కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది.ఆపదలో ఉన్న వర్ధమాన దేశాలకు విపత్తులు, మానవతా సంక్షోభాల సమయాల్లో వైద్య సాయం అందించేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన 'ఆరోగ్య మైత్రి' పథకం కింద పాలస్తీనాకు అత్యవసర వైద్య సామగ్రిని పంపించాలని విజ్ఞప్తి చేసింది. మానవతా విలువలు, ప్రపంచ శాంతి, సామాజిక న్యాయం పట్ల భారత్ కు ఉన్న చారిత్రక నిబద్ధతను ఈ సందర్భంగా గుర్తుచేస్తూ, వేలాది మంది అమాయక పాలస్తీనా పౌరుల ప్రాణాలను కాపాడేందుకు ఇదే సరైన సమయమని రాయబార కార్యాలయం



అభిప్రాయపడింది.

**గాజాలో వైద్య సేవల సంక్షోభం:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం.. గాజాలోని 36 ఆసుపత్రులలో కేవలం 19 మాత్రమే ప్రస్తుతం అత్యంత పరిమిత వనరులతో పాక్షికంగా సేవలందిస్తున్నాయి. అత్యవసర శస్త్రచికిత్సలకు అవసరమైన మత్తుమందులు, యాంటీబయాటిక్స్, డయాలసిస్ కిట్లు, రక్తం, కనీసం ఆసుపత్రులలో జనరేటర్లు నడపడానికి కావాల్సిన ఇంధనం కూడా అక్కడ లభించడం లేదు. శిథిలాల కింద వేలాది మృతదేహాలు పేరుకుపోవడం, కలుషిత తాగునీరు, పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రమాదకరమైన అంటువ్యాధులు, చర్మవ్యాధులు శరవేగంగా వ్యాపిస్తూ చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.మరోవైపు.. నిధుల కొరత వల్ల వెస్ట్ బ్యాంక్ పరిధిలోనూ వైద్య సేవలు నిలిచిపోతున్నాయి. అక్కడ పాలస్తీనా ఆరోగ్య శాఖ సేకరించాల్సిన 520 రకాల అత్యవసర మందులలో 180 రకాల మందులు అసలు అందుబాటులో లేవు. కేన్సర్ రోగులకు అవసరమైన 50 శాతం మందుల నిల్వలు పూర్తిగా జీరో శాతానికి చేరాయి. మందులు, వైద్య పరికరాల కొరత వల్లే వెస్ట్ బ్యాంక్ లో జరగాల్సిన దాదాపు 11 వేల శస్త్రచికిత్సలు వాయిదా పడ్డాయి.ఈ విపత్కర పరిస్థితులు పాలస్తీనా ప్రజలను నెమ్మదిగా మరణానికి దగ్గర చేస్తున్నాయని, మానవతా దృక్పథంతో తక్షణ సాయం అందించాలని కోరింది. సుమారు 100 మిలియన్ డాలర్ల విలువైన అత్యవసర ప్రాణ రక్షణ మందులను, వైద్య నిల్వలను త్వరితగతిన సరఫరా చేయాలని అంతర్జాతీయ సమాజంతో పాటు భారత ప్రభుత్వం, వైద్య సంస్థలు, స్వచ్ఛంద సామాజిక సంస్థలను భారత్ లోని పాలస్తీనా రాయబార కార్యాలయం అభ్యర్థించి


### 'ఎల్ నినో' ప్రభావంతో రైతులకు షాక్...

# పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా రుతుపవనాలు!

జూన్ నెల చివరి దశకు చేరుకున్నా రాష్ట్రంలో వానల ఊసే లేకుండా పోయింది. నైరుతి రుతుపవనాలు జూన్ 8నే రాష్ట్రాన్ని తాకినప్పటికీ.. గత పది రోజులుగా ఆశించినంత ముందుకు కదలడం లేదు. ఫలితంగా తెలంగాణలోని 429 మండలాల్లోకి రుతుపవనాలు ఇంకా విస్తరించలేదు. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా వాతావరణాన్ని శాసిస్తున్న 'ఎల్ నినో' ప్రభావమేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితుల కారణంగా సూర్యుడు ఇంకా నిప్పులు చెరుగుతుండటంతో వడగాలులు కొనసాగుతున్నాయి. దుక్కులు సిద్ధం చేసుకున్న రైతాంగం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తోంది.

**25 జిల్లాల్లో లోటు వర్షపాతం.. పెద్దపల్లిలో అత్యధికం**

సాధారణంగా జూన్ రెండో వారం ముగిసేసరికి వానలు పుంజుకుంటాయి. కానీ ఈ ఏడాది భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 19 నాటికి రాష్ట్రంలో 76.3 మి.మీ. సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. కేవలం 54.6 మి.మీ. మాత్రమే కురిసింది.




అంటే ప్రస్తుతం రాష్ట్రంలో 28 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. మొత్తం 25 జిల్లాల్లో ఈ లోటు స్పష్టంగా కనిపిస్తుండగా.. 11 జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లాలో అత్యధికంగా 74 శాతం లోటు నమోదైంది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 70 శాతం, సిద్దిపేటలో 64 శాతం చొప్పున వర్షపాతం పడిపోయింది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ వంటి కొన్ని జిల్లాల్లో మాత్రం ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

**జులై మినహా.. మిగతా నెలల్లో గండమే!**

భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఈ ఏడాది వానాకాలం సీజన్ మొత్తం మీద తెలంగాణలో 20 శాతం లోటు తప్పేలా లేదు. ఎల్ నినో ప్రభావం వల్ల రాబోయే నెలల్లో వర్షాలు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. రాష్ట్రాన్ని కాస్తో కూస్తో ఆదుకునేది జులై నెల ఒక్కటేనని అధికారులు చెబుతున్నారు. జులైలో వర్షాలు కొంతమేరకు ఆశాజనకంగా ఉన్నప్పటికీ.. కీలకమైన ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మళ్లీ తీవ్రమైన లోటు ఏర్పడే అవకాశం ఉంది.ముఖ్యంగా నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, గద్వాల, నాగర్‌కర్నూల్ వంటి పరిసర జిల్లాల్లో ఏకంగా 30 శాతం వరకు వర్షపాతం తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సాధారణంగా జూన్ నుండి సెప్టెంబర్ వరకు కురవాల్సిన సగటు వర్షపాతాలు ఎల్ నినో దెబ్బకు తలకిందులయ్యే ప్రమాదం కనిపిస్తుండటంతో, ఈసారి వానాకాలం సాగుపై రైతులు ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# యోగాతోనే ఆరోగ్యకరమైన జీవనవిదానం సాధ్యం....

**ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగనే మార్గం....**

**అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2026.....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, తెలంగాణ బ్యూరో :** యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. ఇది కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాదు; శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమన్వయాన్ని నెలకొల్పే సమగ్ర జీవన విధానం. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా ప్రాముఖ్యత మరింత పెరిగింది. ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్ర:**

2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు కల్పించాలని ప్రతిపాదించారు. ప్రపంచంలోని 177 దేశాల మద్దతుతో 2014 డిసెంబర్ 11న ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. 2015 జూన్ 21న తొలిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**2026 ఇతివృత్తం – ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా.**

2026 సంవత్సరంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. వృద్ధాప్యంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల వృద్ధులు స్వావలంబనతో, ఉత్సాహంగా, ఆరోగ్యంగా జీవించగలుగుతారు.

**ప్రపంచవ్యాప్తంగా యోగా విస్తరణ:**

నేడు యోగా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య ఉద్యమంగా మారింది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలతో పాటు అనేక దేశాల్లో యోగా కేంద్రాలు, పరిశోధనా సంస్థలు, శిక్షణా కార్యక్రమాలు




నిర్వహించబడుతున్నాయి. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తోందని అనేక శాస్త్రీయ అధ్యయనాలు నిర్ధారించాయి.

**యోగా వల్ల కలిగే ప్రయోజనాలు:**

శారీరక దృఢత్వం పెరుగుతుంది.
మానసిక ఒత్తిడి తగ్గుతుంది.
గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.
రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.
శ్వాసకోశ సామర్థ్యం పెరుగుతుంది.
శరీర వశ్యత, సమతుల్యత మెరుగుపడుతుంది.
ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.
మధుమేహం, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.
వృద్ధాప్యంలో స్వతంత్ర జీవన సామర్థ్యం పెరుగుతుంది.

యువత మరియు విద్యార్థుల పాత్ర

ప్రస్తుత డిజిటల్ యుగంలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లతో గడుపుతోంది. దీనివల్ల శారీరక, మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. ప్రతిరోజూ 20 నుంచి 30 నిమిషాల యోగా సాధన చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. అందువల్ల ప్రతి పాఠశాల, కళాశాలలో యోగా సాధనను ప్రోత్సహించడం అవసరం.

**ముగింపు:**

యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన శాశ్వతమైన వరం. ఇది అన్ని వయస్సుల వారికి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, ప్రశాంతతను అందించే జీవన విధానం. అంతర్జాతీయ యోగా దినోత్సవం–2026 మనందరికీ యోగాను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలనే సందేశాన్ని అందిస్తోంది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి.

**నినాదాలు:**

ప్రతిరోజూ యోగా – జీవితాంతం ఆరోగ్యం యోగమే ఆరోగ్యానికి మార్గం – యోగమే ఆనందానికి మూలం
ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం... ప్రతి ఇంటా యోగా, ప్రతి రోజూ యోగా
యోగాతో ఆరోగ్యం – ఆరోగ్యంతో ఆనందం
యోగా చేయండి... రోగాలను దూరం చేయండి.

**రచన: వేల్పుల మహేందర్,**
**9912775834,**
**ఎం.ఎస్సీ., ఎం.ఏ., ఎం.ఎడ్.**
**అధ్యాపకులు.**



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న

# మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం, ఆలేరు పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం, తీర్థప్రసాదం అందజేసి వేదాశీర్వచనం చేశారు. తదుపరి యాదగిరిగుట్టలో లబ్ధిదారురాలు శ్రీమతి వడిగల లావణ్య నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి మహిళా సంఘాలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తదనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను మాదిగ జాతి ఉపయోగించుకోవాలి

**మాదిగ జాతి విద్యార్థులలో అక్షరాస్యతను పెంపొందించాలి**

**జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి.....**

**ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆలేరు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మాదిగ జాతి విద్యార్థులలో అక్షరాస్యతను పెంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను ఉపయోగించుకునేలా చైతన్యం చేయడం కోసం గో టు విలేజ్ కార్యక్రమం... ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగినది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం రోజు ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో గో టు విలేజ్ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి





యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.... మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడంతో పాటు, జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ జండా గద్దెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని, జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టి, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని గో టు విలేజ్ కార్యాచరణలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ గ్రామ సర్పంచ్ మరియు ఎంఆర్పిఎస్ మండల శాఖ



అధ్యక్షులు కర్ణాకర్ మాదిగ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు బిర్రు కరుణాకర్ మాదిగ, నల్ల రాజు మాదిగ కోట గణేష్ మాదిగ, టోట్ల హరీష్ మాదిగ, నల్ల నర్సింహ్మా మాదిగ, సాయి మాదిగ, సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొని దళిత రత్న అవార్డు తీసుకున్న బిర్రు మహేందర్ మాదిగ ని మరియు నూతనంగా గెలిచిన సర్పంచ్ జెర్రిపోతుల కర్ణాకర్ మాదిగ లను కార్యక్రమం అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఫార్ములా వన్ అధ్యయనానికి టాస్క్ ఫోర్స్..

## 2028లో ఇండియన్ గ్రాండ్ పిక్స్ సాధ్యమేనా..!

భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ వేగం పుంజుకోనుంది. ఫార్ములా వన్ రేసును ఆరంభించేందుకు క్రీడా మంత్రిత్వ శాఖ పావులు కదుపుతోంది. క్రీడా మంత్రి మన్సూఖ్ మాండవీయ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. త్వరలోనే ఫార్ములా వన్.. వంటి మోటార్ స్పోర్ట్స్ పోటీల నిర్వహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. 2028లో భారత గడ్డపై మోటార్ గ్రాండ్ ప్రిక్స్ ఈవెంట్ జరపడమే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ సలహాలు, సూచనలు ఇవ్వనుంది. సాకర్‌తో పాటు మోటార్ స్పోర్ట్స్ వంటి ఆటల్ని ఇష్టపడే భారతీయులు చాలామందే. బుల్లెట్ వేగంతో రయ్‌రయ్‌మంటూ ట్రాక్ మీద కార్లు దూసుకెళ్లే ఫార్ములా వన్‌ను చూసేందుకు రెండు కళ్లు చాలవు. అందుకే.. ఈ ఆటను మనదేశంలోకి మళ్లీ తీసుకొచ్చేందుకు క్రీడల మంత్రి మన్సూఖ్ మాండవీయ ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో ప్రస్తుతం మోటార్ స్పోర్ట్స్ పరిస్థితి ఎలా ఉంది? అనేది తేల్చడం కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్‌లో ఈ ఆటను మరింత విస్తరించేందుకు అవసరమైన ఏర్పాట్లు, విధివిధానాల ఖరారు బాధ్యతల్ని



ప్రత్యేక బృందానికి అప్పగించినట్టు మాండవీయ వెల్లడించారు. భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అధ్యయనానికి నలుగురు - ఐదుగురు సభ్యులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశాం. ప్రస్తుతం మనదేశంలో ఈ ఆటకు ఎంత ఆదరణ ఉంది? మోటార్ స్పోర్ట్స్ విస్తరణ అవకాశాలు.. వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ దృష్టి సారించనుంది. భారత్‌లో ఈ ఆటను అభివృద్ధి చేయడం ద్వారా ఒనగూరే అంతర్జాతీయ, ఆర్థిక, పర్యాటక, పెట్టుబడి పరమైన ప్రయోజనాలను ఈ బృందం అధ్యయనం చేయనుంది. రెండేళ్లలో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ నిర్వహించడమే మా లక్ష్యం అని మాండవీయ పీటీఐతో పేర్కొన్నారు. నిరుడు డిసెంబర్‌లో భారత్‌లో మోటార్ స్పోర్ట్స్ అభిమానుల సంఖ్య 7.9 కోట్లుగా ఉందని ఫార్ములా వన్ గణాంకాలు వెల్లడించాయి.

# యంగ్ క్రికెటర్లకు ఆదర్శంగా యశ్వీర్ గౌడ్ ప్రయాణం....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : గల్లీ** క్రికెట్ నుంచి అండర్ 19 జట్టుకు రాజపేట గ్రామానికి చెందిన ఊట్కూరి యశ్వీర్ గౌడ్ ప్రయాణం ప్రారంభమైంది. సమ్మర్ క్యాంపు నుంచి ప్రతిష్టాత్మక హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టులోకి ఎంపికైన ఆలౌండర్ యశ్వీర్ గౌడ్ ప్రయాణం యంగ్ క్రికెటర్లకు ఆదర్శంగా నిలిచింది. ఈనెల 21 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభంకానున్న టి.జి -20 లీగ్ కోసం యశ్వీర్ గౌడ్ తన బౌలింగ్, బ్యాటింగ్ కు పదునుపెడుతున్నాడు. ఇలాంటి లీగ్ వల్ల గ్రామీణ ప్రతిభ వెలుగులోకి వస్తుందని, క్రికెటర్లకు మంచి ఉత్సాహాన్ని ఇస్తాయని యశ్వీర్ చెబుతున్నాడు. హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించటం ఎంతో సంతోషంగా ఉందని, ఎలాగైన తొలి ట్రోఫీ సాధిస్తామని యశ్వీర్ గౌడ్ చెప్పారు.

# కోడె మొక్కులు చెల్లించుకున్న సందిల భాస్కర్ గౌడ్...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 20, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్, రాజపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. మూడవసారి రాజపేట పాల సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయన వేములవాడ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, సీనియర్ పాత్రికేయులు ఠాగూర్ హిమ్మత్ సింగ్ తదితరులున్నారు.

# *తొలి శతకంతో రెచ్చిపోయిన షాహిదీ.. స్వల్ప స్కోర్‌కే అఫ్గనిస్థాన్ ఆలౌట్..!*

తొలి రెండు వన్డేల్లో తేలిపోయిన అఫ్గనిస్థాన్ బ్యాటర్లు మూడో మ్యాచ్‌లోనూ తడబడ్డారు. ఆరంభంలోనే టాపార్డర్‌ను ప్రసిధ్ కృష్ణ(5-23) పెవిలియన్ చేర్చి కాబూలీ టీమ్‌ను హడలెత్తించాడు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా హష్మతుల్లా షాహిదీ(102 ) ఒంటరి పోరాటంతో జట్టను ఆదుకున్నాడు. అజ్మతుల్లా ఒమర్‌జాయ్(50)తో కలిసి దంచేసిన షాహిదీ వన్డేల్లో తొలి శతకంతో రెచ్చిపోయాడు. అతడి కృషితో అఫ్గన్ జట్టు భారత్‌కు సవాల్ విసరే స్కోర్ చేయగలిగింది. నామమాత్రమైన మూడో వన్డేలోనూ భారత బౌలర్లు చెలరేగారు. చెపాక్ స్టేడియంలో ప్రసిధ్ కృష్ణ(5-23) అఫ్గనిస్థాన్.. టాపార్డర్‌ను పడగొట్టాడు. రహ్మానుల్లా గుర్బాజ్(5), ఇబ్రహీం జద్రాన్(11), రహ్మత్ షా(5)లను ప్రసిధ్ వెనక్కి పంపగా.. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన హష్మతుల్లా షాహిది(102) క్రీజునంటుకుపోయాడు. భారత బౌలర్లను కాచుకొని అర్ధ శతకంతో రాణించాడు. అజ్మతుల్లా ఒమర్‌జాయ్(50)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పి స్కోర్ దాటించాడు. షాహిదీతో కలిసి స్కోర్ బోర్డును నడిపిస్తున్న అజ్మతుల్లాను ప్రిన్స్ యాదవ్() ఔట్ చేయడంతో.. మొహమ్మద్ నబీ(21) కాసేపు పోరాడాడు. కానీ, అతడిని గుర్నూర్ బ్రార్ బౌల్డ్ చేసి ఆరో వికెట్ అందించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా షాహిదీ మాత్రం జోరు తగ్గించలేదు. వాషింగ్టన్ సుందర్ వేసిన 44వ ఓవర్లో బౌండరీతో ఈ కుర్రాడు తొలి శతకం అందుకున్నాడు. సెంచరీ బాదిన షాహిదీని ఔట్ చేసిన ప్రసిధ్ ఐదో వికెట్ ఖాతాలో వేసుకోగా.. 45వ ఓవర్లోనే అఫ్గనిస్థాన్ 218 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో బ్రార్, హర్ష్ దూబే చెరొక వికెట్ తీశారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.